



# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY





PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | శనివారం 19-08-2023 | సంపుటి : 04 | సంచిక : 309 | పేజీలు : 8 | వెల : రూ 3-00

# వరల్డ్ టూరిజంలో ఏపీకి ప్రత్యేక స్థానం రావాలి: సీఎం జగన్






విజయవాడ:( విభారె) ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం విజయవాడలో పర్యటించారు. గుణదలలో నూతనంగా నిర్మించిన హయత్ ప్లేస్ హోటల్‌ను సీఎం జగన్ ప్రారంభించారు.హయత్ ప్లేస్ హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హోంశాఖమంత్రి తానేటి వనిత, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పర్యాటకశాఖ మంత్రి ఆర్‌కే రోజా, గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, హోటల్ హయత్ ప్లేస్ ఛైర్మన్ ఆర్ వీరా స్వామి, ఉన్నతాధికారులు, పలువులు ఇతర ప్రజా ప్రతినిధులు.పాల్గొన్నారు.? హయత్ ఛైర్మన్ వీరస్వామి, హయత్ ఇంటర్నేషనల్ ఏరియా ప్రెసిడెంట్ శ్రీకాంత్, మేనేజింగ్ డైరెక్టర్ సాయికార్తీక్‌లతో పాటె ఈ ప్రాజెక్టులో మవేకమైన అందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు సీఎం జగన్?విజయవాడలోనే కాకుండా ఆంధ్రరాష్ట్రమంతా ఇలాంటి ప్రసిద్ధి చెందిన బ్రాండ్స్, ప్రముఖ హోటల్స్ వచ్చి... ఆంధ్రరాష్ట్రం కూడా గ్లోబల్ ఫ్లాట్‌ఫాంమీద, ప్రపంచ పర్యాటక మ్యాప్‌లో ఒక ప్రత్యేకమైన స్థానం పొందాలని... మంచి టూరిజం పాలసీని తీసుకువచ్చాం. మంచి టూరిజం పాలసీని తీసుకునిరావడమే కాకుండా.. మంచి చైన్ హోటల్స్‌ను కూడా ప్రోత్సహిస్తూ వచ్చాం.?ఒబెరాయ్‌తో మొదలుకుని ఇవాళ ప్రారంభం చేసుకుంటున్న హయత్ వరకు దాదాపు 11 పెద్ద బ్రాండ్లకు సంబంధించిన సంస్థలన్నింటినీ ప్రోత్సహిస్తూ ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పర్యాటక మ్యాప్‌లో పెట్టేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నాం.ఈ కార్యక్రమం ఇంకా మరో నలుగురికి స్ఫూర్తినివ్వాలని, మరో నలుగురు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని కోరుకుంటున్నాను. వారందరికీ ఇలాంటి ప్రోత్సహకాలిచ్చి ఏపీని వరల్డ్ టూరిజం మ్యాప్‌లో పెట్టేందుకు అవసరమైన సహాయసహకారాలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.?విజయవాడ నగరంలో మంచి ఇంటర్నేషనల్ బ్రాండ్ హోటల్స్ ఇంకా రావాలని, ఇవి రాష్ట్ర మంతటా విస్తరించాలని మనసారా కోరుకుంటున్నాను.

# ఉద్యోగుల సమస్యలను సకాలంలో పరిష్కరించండి

## జిల్లా అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.జి.సృజన



,కర్నూలు, ఆగస్టు, 18 ( విభారె) :ఉద్యోగుల సమస్యలకు సంబంధించి వచ్చిన ప్రతి ఒక్క అర్జీని సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఉద్యోగుల స్పందన కార్యక్రమంలో కలెక్టర్ ఉద్యోగుల నుండి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన అర్జీల తరహాలోనే ఉద్యోగుల సమస్యలను కూడా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..స్పందన లో వచ్చిన ప్రతి అర్జీని రిజిస్టర్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు ..ఔట్ సోర్సింగ్,కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను ఆన్లైన్ లో నమోదు చేసే అవకాశం లేనందున వారి అర్జీలను రిజిస్టర్ లో నమోదు చేసి పంపాలని డి ఆర్వో ను ఆదేశించారు.... వచ్చిన అర్జీలకు సంబంధించి ఒక గ్రీవెన్స్ రిజిస్టర్ నిర్వహిస్తూ, ఏ శాఖకు ఎన్ని గ్రీవెన్స్ లు పంపించడం జరిగిందన్న విషయాలను కూడా అందులో నమోదు చేయడం జరుగుతుందన్నారు. అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, పరిష్కారానికి వీలులేని అర్జీలకు ఏ కారణంతో పరిష్కరించలేకపోయామో తెలుపుతూ ఎండార్స్మెంటును అర్జీదారునికి కచ్చితంగా అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఒక వేళ అర్జీలను జిల్లా స్థాయిలో కాకుండా ఆ పై అధికారులు పరిష్కరించాల్సి ఉంటే వాటిని పై అధికారులకు ఫార్వర్డ్ చేయాలని సూచించారు.. అలాకాకుండా నా పరిధిలో లేదు, పై అధికారులను కలవండి అని చెప్పకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు.. ఆయా శాఖలో ఉన్న అడ్మినిస్ట్రేషన్ సెక్షన్ లో ఉన్న అడ్మినిస్ట్రేటివ్ అధికారులు ఉద్యోగుల హక్కులకు భంగం వాటిల్లకుండా న్యాయం చేయాలని కలెక్టర్ సూచించారు. మీ వాళ్ళకు మీరు చేయలేనప్పుడు ఇక ప్రజలకు ఏం చేయగలమని కలెక్టర్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.ఉద్యోగుల స్పందనలో ఎక్కువగా రెవెన్యూ, వైద్యం, విద్య, సాంఘిక సంక్షేమ శాఖల నుండి ఉద్యోగులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవించారు..కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.వి.నాగేశ్వరరావు, జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

శనివారం 19-08-2023

## మోడీని నిలువరించే నేత ఎక్కడ !

భారత రాజకీయాల్లో బలమైన నేతగా తనను తాను సృష్టించుకున్న వ్యక్తి మోడీ. ప్రజలు కూడా ఇప్పుడు మోడీకి ట్యూన్ అవుతున్నారు. అందుకే ఎర్రకోట వేదికగా మరోమారు వచ్చే ఏడాది పంద్రాగస్ట్‌కు జెండా ఎగురేస్తానని ధీమాగా చెప్పారు. ప్రజల్లో మోడీపట్ల ఉన్న భావనతోనే ఆయన కూడా భరోసాగా ఉన్నారని అనుకోవాలి. అలాగే ఇలాంటి భరోసా కల్పించకుంటే ప్రజలు కూడా వెనక్కి తగ్గుతారు. మోడీ వ్యాఖ్యలను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తేలిగ్గా కొట్టి పారేసినా..మోడీ వ్యాఖ్యలపై ప్రజల్లో ఎక్కడా వ్యతిరేకత కానరావడం లేదు. అందుకే మోడీని ఎదరించి మాట్లాడేంతగా ఎవరు కూడా సిద్దంగా లేరు. అంతెందుకు మొన్నటికి మొన్న పార్లమెంటులో అవిశ్వాసం పెట్టిన విపక్ష నేతలు..తాము వాగదల్చుకున్నది వాగి లోక్‌సభను వీడారు. చివరి వరకు మోడీ ఉపన్యాం వింటూనో లేదా..ఆయన మాటలకు మధ్యలో అడ్డం తగులుతూ ఎదరించే ప్రయత్నం చేయలేదు. మణిపూర్‌పై చర్చకు పట్టుబట్టిన నేతలు, మోడీ సమాధానం చెబుతున్న సమయంలో పత్తాలేకుండా పోయారు. మణిపూర్‌లో గతంలో జరిగిన ఘాతుకాలను మోడీ ఏకరువు పెట్టారు. అక్కడ పాలనచేసిన కాంగ్రెస్ వీటిని ఎందుకు నిలువరించలేదని ఏకిపారేశారు. ఆ సమయంలో భారతమాతను హత్యచేశారన్న కాంగ్రెస్ నేత రాహుల్ సభలో లేరు. మొత్తానికి మొన్నటి పార్లమెంట్ సమావేశాల్లో విపక్షాల ఐక్యత కావచ్చు..దేశం ఎదుర్కొంటున్న సమస్యలపైనా కావచ్చు వారికి చిత్తశుద్ద లేదని అర్థం అయ్యింది. ఎంతగా అంటే దేశం పట్ల మోడీకి ఉన్ననిబద్దత కూడా ఈ నేతలకు పైసవంతు కూడా లేదు. అందుకే ప్రజలు మోడీకి జై కొడుతున్నారు. ఇప్పటి వరకూ మోదీని జాతీయ స్థాయిలో ఎదుర్కోగలిగిన నేత ఎవరూ గత తొమ్మిదేళ్లలో ఆవిర్భవించలేదు. ముఖ్యంగా ఉత్తరాదిలో ఆయన ను ఢీకొనగలిగిన నేత ఎవరూ లేరు. రాహుల్ గాంధీ, ప్రియాంక తదితరులంతా దమ్మిాలని వరుస ఎన్నికల్లో తేలిపోయింది. అమేథీలో రాహుల్‌ను ఓడించిన మోడీ, వచ్చే ఎన్నికల్లో సోనియాను కూడా పార్లమెంట్ ముఖం చూడ కుండా చేయగలరనడంలో సందేహం లేదు. కేవలం విమర్శలకు మా÷–తరమే పరిమితమైన రాహుల్ కాంగ్రెస్‌ను నడపడం కూడా అసాధ్యం అని తేలిపోయింది. ఆయనకు నాయకత్వ లక్షణాలు ఉంటే కాంగ్రెస్ పార్టీ కాడిని భుజాన మోసే వారు. మమతా బెనర్జీ, శరద్ పవార్ స్వరాలు బలహీనంగా మారాయి. ఇప్పుడు కెసిఆర్ ఒక్కరే గట్టిగా మోడీకి వ్యతిరేకంగా స్వరం వినిపిస్తున్నట్లు కనిపిస్తున్నా..అదికూడా మేకపోతు గాంభీర్యంగానే కనిపిస్తోంది. అయితే కెసిఆర్‌కు సవాలక్ష లోపాలు ఉన్నాయి. అవినీతి విషయంలో ఆయన ఎక్కడో ఓ చోట ఎప్పుడో ఒకప్పుడు దొరికిపోక తప్పదు. ఈ నేపథ్యంలో నితీశ్ కుమార్ జాతీయ స్థాయిలో మోడీకి ప్రత్యర్థిగా మారేందుకు అవకాశం ఉందన్న ప్రచారంలో భాగంగా కాంగ్రెస్‌ను కలుపుకుని విపక్షాల ఐక్యతకు పాకులడుతున్నారు. ఇండియా పేరుతో ముందుకు సాగుతున్నారు. అయితే మోడీకన్నా గొప్పగా పాలన చేసే నేత కానరాక పోవడంతో ప్రజలు కూడా మానసికంగా బిజెపికి మొగ్గు చూపుతున్నారు. ఆయా రాష్టాల్లో ప్రాంతీయ పార్టీల నేతలు అవినీతిలో మునిగి పోయారు. నేరుగా కుంభకోణాల్లో ప్రమేయం కలిగి ఉన్నారు. ఆయా రాష్ట్రాల్లో వీరిపట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. బెంగాల్లో మమత కావచ్చు...ఎపిలో జగన్ కావచ్చు..తెలంగాణలో కెసిఆర్ ఇలా చెప్పుకుంటూ పోతే ఎక్కడా నిఖార్సయిన నేత కానరావడం లేదు. తెలంగాణ సిఎం కెసిఆర్ కేంద్రాన్ని దుమ్మెత్తిపోస్తూ తన తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. కర్నాకటలో కూడా అవినీతి నేతల కారణంగానే బిజెపి ఓడిపోయిందని గుర్తించాలి. ఇకపోతే దేశంలో విపక్షాల ఐక్యత అన్నది ఎండమావిగా మారింది. ఇండియా పేరుతో జట్టు కట్టినా అదంతా కేవలం ఎన్నికల వరకే అని ప్రజలకు కూడా అర్థం అవుతోంది. ప్రజల్లో మోడీ పట్ల భ్రమలు తొలగిపోయాయని చెబుతున్న వీరు గత పదేళ్ల యూపిఎ పాలనా వైఫల్యాలను మాత్రం అంగీకరించడం లేదు. మోడీది ధృతరాష్ట్ర కౌగిలి... ఎవరినైనా విదిల్చేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య..అద్వానీనే వదిలించు కున్నప్పుడు ఇక ఎవ్వరైనా ఆయనకు ఒక్కటే.. అంటూ ప్రచాం సాగిస్తున్నా.. ప్రజల్లో మాత్రం పెద్దగా ప్రత్యమ్నాయం కనిపించడం లేదన్న భావన వ్యక్తం అవుతోంది.రాజకీయపరమపద సోపాన పటంలో మోడీ నిచ్చెనలు ఎక్కుతూవస్తున్నారు. ఎక్కడాపాములుమింగకుండా జాగ్రత్త పడ్డారు. ఈ క్రమంలోఅవినీతిపై ఇడికొరడా ఝుళిపిస్తోంది.సిబిఐ విచారణ లు సిద్దంగాఉన్నాయి.ఎప్పుడు ఏనేతపై దాడులు జరుగుతాయో తెలియడం లేదు. అందుకే మోడీ అన్నా, కేంద్రం అన్నా అంతా భయపడుతున్నారు. అవినీతి మరకలు లేకుంటే భయపడాల్సిన పనిలేదు. అంతెందుకు మహిళ అయిన తనను ఇడి విచారించడా న్ని ఎమెమెల్సీ కవిత సవాల్ చేశారు. అవినీతి మరక లేకుంటే విచారణకు భయపడాల్సిన పనిలేదు. అందుకే తమ అధికారం కాపాడుకోవం ఎలా అన్న భావనలో ప్రాంతీయపార్టీల నేతలు ఉన్నారు. దేశంలో అనేక ప్రాంతీయ పార్టీల నేతలు ప్రధాని మోదీకి స్నేహహస్తం చాచడం తప్ప మార్గం లేదని కూడా భావిస్తున్నట్లుగా ఉంది. పార్లమెంట్‌లో కూడా ప్రతిపక్షాలు కలిసికట్టుగా పోరాడలేని పరిస్థితి ఇటీవలి సమావేశాల్లో చూశాం. మహారాష్ట్రలో అనూహ్యం గా శివసేన చీలిపోయి బిజెపితో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత శివసేన ఉనికి లేకుండా పోయింది. శరద్ పవార్ కూడా ఊగిసలా టలో ఉన్నారన్న వార్తలు వస్తున్నాయి. మొత్తంగా దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తిరుగులేదనే అభిప్రాయం అంతటా తలెత్తింది. స్వాధీనం చేసుకోవడంతో అవినీతి బట్టబయలు అయ్యింది.

## ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

### జాయింట్ కలెక్టర్ తాటిమాకుల రాహుల్ కుమార్ రెడ్డి



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 18 విభారె న్యూస్ :–ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఉద్యోగుల గ్రీవెన్స్ డేను నిర్వహిస్తోందని సమస్యలను నిశితంగా పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ తాటిమాకుల రాహుల్ కుమార్ రెడ్డి అధికారులను సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ప్రభుత్వ ఉద్యోగుల గ్రీవెన్స్ డే నిర్వహించి వివిధ కార్యాలయాల సిబ్బంది నుండి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ తాటిమాకుల రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగుల సమస్యలను నిబంధనల మేరకు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కార మార్గాలు చూపాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేసారు. ఉద్యోగుల గ్రీవెన్స్ డే లో స్వీకరించిన అర్జీలకు సంబంధించి అధికారులు తీసుకున్న చర్యలు సంబంధిత పూర్తి సమాచారంతో వచ్చే సమావేశానికి రావాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వుల నెం.1233 లోని ఆదేశాల మేరకు నెలలో ప్రతినెల 3వ శుక్రవారం ఉద్యోగుల గ్రీవెన్స్ డే ను ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు.జిల్లాలో వివిధ శాఖల నుంచి 19 మంది ఉద్యోగులు తమ సమస్యలపై జాయింట్ కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు వాటిలో కొన్ని.1) స్త్రీశిశు సంక్షేమ శాఖలో పనిచేస్తున్న సూపర్వైజర్ పల్లె ధరణమ్మ తనకు కేవలం 8 నెలలు మాత్రమే పదవి విరమణ కాల వ్యవధి వుందని.... నన్ను కడప జిల్లా దువ్వూరు మండలం చాపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు కు బదిలీ చేయడం జరిగిందని.. తన బదిలీని నిలుపుదల చేయుటకు చర్యలు గైకొనగలరని కోరుతూ జెసి కి దరఖాస్తు సమర్పించుకున్నారు. 2)సచివాలయం హెల్త్ వార్డు సెక్రటరీ మరియు ఎఎన్ఎం కార్యదర్శులను గ్రేడ్ 3కి బదులుగా గ్రేడ్ 2 గా పరిగణించాలని,అలాగేఏఎన్ఎంలకు యూనిఫామ్అలవెన్సులుఇవ్వాలని, రెగ్యులర్ అయిన సచివాలయం ఏఎన్ఎంలకు హెచ్ ఆర్ ఎం ఎస్ లాగిన్ లో సాధారణ సెలవుల సెలవులు జమ కాలేదని, జమ అయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేస్తూ జాయింట్ కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించారు.

## తెలుగు గంగకు నీరు విడుదల చేసిన ఎమ్మెల్యే శిల్పా



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 18 విభారె న్యూస్ :– . వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి తెలుగు గంగ కాలువకు శుక్రవారం నాడు పూజలు నిర్వహించి అనంతరం నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి , ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి , శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్ప భువనేశ్వర్ రెడ్డి ఎంపీపీ బి. యశస్విని రెడ్డి . ఈ కార్యక్రమంలో మహానంది,, బండి ఆత్మకూరు, వెలుగోడు మండలాల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు రైతులు అధికారులు పాల్గొన్నారు.

## విశ్వకర్మలందరం నరేంద్రమోడీకి రుణపడి ఉంటారు



కోడుమూరు ఆగస్టు 18 విభారె న్యూస్.ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీమతి పురందేశ్వరి యొక్క ఆదేశాలతో రాష్ట్రాన్ని ఓబిసి మోర్చ అధ్యక్షులు రంగులగోపి శ్రీనివాస్ యొక్క సూచనలతోనే శుక్రవారం కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గంలోని విశ్వకర్మ కుటుంబ సభ్యులతో కలిసి భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ధన్యవాదములు మొన్న జరిగినటువంటి 77వ స్వాతంత్ర సంబరాల సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్నటువంటి సాంప్రదాయ కళాకారులను ప్రోత్సహించడం కోసం పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది దానికి కృతజ్ఞతా భావంగా దేశానికి స్వాతంత్రం వచ్చిన ఏన్నో సంవత్సరాల తర్వాత మాకోసం మాసంక్షేమం కోసం మా అర్థికత కోసం ఆలోచించినటువంటి అని చెప్పేసి మీ యొక్క కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఓబిసి మోర్చ జోనల్ ఇన్చార్జి మురళినాయుడు ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉల్చాల లక్ష్మణ్ నాయుడు మాట్లాడుతూ పియమ్ విశ్వకర్మ యోజన అనేది దేశంలో ఉన్నటువంటి సాంప్రదాయ కళాకారులను ప్రోత్సహించడం కోసం తీసుకొచ్చినటువంటి పథకం ఈపథకంలో భాగంగా దేశవ్యాప్తంగా ఉన్నటువంటి 30 లక్షల కుటుంబాల సంక్షేమం కోసం ఆలోచించి 13 వేల కోట్లు కేటాయించినందుకు భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీకి మనమంతా రుణపడి ఉంటామని చెప్పారు మొదటిసారిగా దరఖాస్తు చేసుకోవడానికి 18 రకాలకు చెందినటువంటి కళాకారులకు అవకాశం ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో వేల్పులగోపాల్ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి జిల్లా కార్యవర్గ సభ్యులు అశోక్ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు షణ్ముఖఆచారి కర్నూలు రూరల్ మండల అధ్యక్షులు బెస్తఈరన్న ఓబిసి మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ వివీరశేఖరఆచ్యారి శేఖర్అచ్యారి శ్రీనివాసఅచ్యారి తిమ్మయ్యఅచ్యారి నాగేంద్రఅచ్యారి రామయ్యఅచ్యారి శేఖరఅచ్యారి నరేష్ఆచ్యారి మధుఆచ్యారి మహేశ్వరఅచ్యారి యుగంధర్ ఆచ్యారి రామకృష్ణఅచ్యారి మహేష్ఆచ్యారి శ్రీనివాస సురేంద్రఅచ్యారి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు సమస్యల పరిష్కారమే గ్రీవియన్స్ డే

### నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ కె . రఘువీర్ రెడ్డి




నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 18 విభారె న్యూస్ :–పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు శుక్రవారం నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవియన్స్ డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న ముగ్గురు పోలీసు సిబ్బంది వారి మ్యూచువల్ ట్రాన్స్ఫర్, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్పీ గారికి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ గారు సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు. ప్రతి శుక్రవారం నిర్వహించే పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమంలో సిబ్బంది వారి సమస్యలను నిర్భయంగా తెలియజేసుకోవచ్చని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. విధినిర్వహణలో సిబ్బంది సతమత పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని తెలియచేసినారు.సిబ్బంది యొక్క ఫిర్యాదుల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత జిల్లా పోలీసు కార్యాలయ అధికారులను ఆదేశించారు. ఈ కార్యాక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు అడిషనల్ ఎస్పి అడ్మిన్ జి .వెంకట రాముడు గారు పాల్గొన్నారు.

# వైసిపికి భారీ షాక్

## పార్టీని వీడిన గన్నవరం నేత యార్లగడ్డ టిడిపిలో చేరుతానని ప్రకటన



వజయవాడ,ఆగష్టు18 :వైసిపిని వీడుతున్నట్లు గన్నవరం నేత యార్లగడ్డ వెంకట్రావు ప్రకటించారు. టిడిపిలో చేరేందుకు ఆ పార్టీ అధినేత చంద్రబాబు అపాయింట్ కోరుతున్నానని చెప్పారు. గన్నవరం అభ్యర్థిగా తాను పనికొస్తానని భావిస్తే టికెట్ ఇవ్వాలని కోరారు. విజయవాడలో తన అనుచరులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడారు. పార్టీ కోసం అన్నీ చేసినా ఉంటే ఉండు.. పోతే పో అని సజ్జల రామకృష్ణారెడ్డి అవమానిం చారని వెంకట్రావు ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ నేతలతో కీలక సమావేశం నిర్వహించిన ఆయన పార్టీలో తనకు ఎదురవుతున్న పరిస్థితుల్ని ఏకరువు పెట్టారు. ఎక్కువ మంది అనుచరులు టీడీపీలో చేరాలని సూచించడంతో ఆయన .. ఆ దిశగా నిర్ణయం తీసుకున్నారు. తాను గన్నవరం నియోజకవర్గ ంలో పార్టీ కోసం అన్నీ చేశానన్నారు. పార్టీ కోసం ఎంత కష్టపడి నా.. తనకు టిక్కెట్ ఇవ్వలేకపోతున్నానని చెబితే బాగుండేది కానీ.. ఉంటే ఉండు..పోతే పో అనడం ఏమిటని ఆవేదన వ్యక్తం చే?శారు. తాను పార్టీని టిక్కెట్ తప్ప ఏమీ అడగలేదన్నారు. వైఎస్ఆర్ ఉండి ఉంటే తనకు ఈ పరిస్థితి వచ్చేది కాదని చెప్పుకొచ్చారు. తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబు అపాయింట్ మెంట్ కావాలని యార్లగడ్డ వెంకట్రావు మీడియా ద్వారా విజ్ఞప్తి చేశారు. ఉంటే ఉండు.. పోతే పొమ్మని సజ్జల అనడాన్నికలలో కూడా ఊహించలేకపోయానన్నారు. టీడీపీ కంచుకోటలో తన వంతు పోరాటం చేశానని.. నా బలం ఇప్పుడు బలహీనత అయిందా అని.. యార్లగడ్డ వైసీపీ హైకమాండ్ ను ప్రశ్నించారు. నమ్మిన మనుషుల్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఏ పార్టీకైనా ఉంటుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ టిక్కెట్ ఇస్తే.. గన్నవరంలో గెలిచి చూపిస్తానన్నారు. అమెరికాలో వ్యాపారాలు చేస్తున్న యార్లగడ్డ వెంకట్రావు జగన్ ఆహ్వానం మేరకు వైసీపీలో చేరారు. మొదట పెనుమలూరు నియోజకవర్గంలో పని చేసుకున్నారు. తర్వాత గన్నవరం నుంచి పోటీ చేయమని ఆదేశిస్తే పోటీ చేశారు. గత ఎన్నికల్లో వల్లభనేని వంశీ చేతిలో స్వల్ప తేడాతో పరాజయం పాలయ్యారు. అయితే వంశీ వైసీపీలో చేరడంతో.. ఆయనకే టిక్కెట్ ఖరారు చేశారు. టీడీపీలో ఉండగా.. తమను నానా ఇబ్బందులు పెట్టారని.. వైసీపీ క్యాడర్ పై కేసులు పెట్టారని వంశీతో కలిసి పనిచేసే ప్రసక్తే లేదని ఆయన యార్లగడ్డ వెంకట్రావుతో పాటు మరో వైసీపీ నేత దుట్టా రామచంద్రరావు కూడా ప్రకటించారు.

## జగన్.. రాజకీయ నాయకుడు కాదు.. వ్యాపారి: పవన్ కల్యాణ్



విశాఖ: వైకాపా పాలనలో ఆంధ్రప్రదేశ్ నేరాలకు నిలయంగా మారిందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ దుయ్యబట్టారు. చిత్తూరులో ఒకేరోజు చాలా మంది బాలికలు అదృశ్యమయ్యారని ఆరోపించారు.దీనిపై దర్యాప్తు చేయాలని కోరితే.. పోలీసులు ఏమీ జరగనట్లే మాట్లాడుతున్నారన్నారు. విశాఖలో ఈ మేరకు మీడియాతో పవన్ మాట్లాడారు. "పోలీస్ స్టేషన్ వరకు రాకముందే చాలా పిటిషన్లు నా వద్దకు వస్తున్నాయి. పోలీసులను ప్రశ్నిస్తే తల్లిదండ్రుల పెంపకంలో లోపమని చెబుతున్నారు. తాడేపల్లిలోనూ నేరాల తీవ్రత పెరిగింది. పోలీసుల వద్దకు వెళితే ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదు" అని పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు."రాష్ట్రంలో రియల్ ఎస్టేట్, మైనింగ్ వ్యాపారం జరుగుతోంది. ప్రభుత్వంలో ఉన్న వ్యక్తులకు రూ.వేల కోట్లు అక్రమం గా వెళ్తున్నాయి. విశాఖలో పెద్దఎ త్తున భూ దోపిడీ జరుగుతోంది. లాటరైట్ పేరుతో బాక్సైట్ తవ్వుతున్నారు. విశాఖలో 271 ఎకరాల్లో తవ్వకాలు జరిపి కడప సిమెంట్ కర్మాగారానికి తరలిస్తు న్నారు. ఖనిజాల తవ్వకాలతో పర్యావరణం తీవ్ర స్థాయిలో విధ్వంసం అవుతోంది. జగన్.. రాజకీయ నాయకుడు కాదు.. వ్యాపారి. బ్రిటీష్ హయాం లో కంటే తీవ్రంగా విభజించి పాలిస్తున్నారు" అని పవన్ ధ్వజమెత్తారు.

# గర్భిణిని ఆదుకున్న బ్లూ కోల్ట్ పోలీసులు

కడవ పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణి కి బ్లూ కోల్ట్ పోలీసులు అండగా నిలిచారు. 'రక్షక్' వాహనం ద్వారా కొత్త బస్సు స్టాండ్ వద్దకు చేర్చి అనంతరం 108 వాహనంలో రిమ్స్ సర్వజన అస్పత్రి కి తరలించారు. చిన్న చౌకు పరిధిలోని పక్కీరు పల్లి లో శుక్రవారం తెల్లవారుఝామున 4 గంటల సమయంలో బాధితురాలు పురిటి నొప్పులలో బాధపడింది. గస్తీ నిర్వహిస్తున్న బ్లూ కోల్ట్ సిబ్బంది బాధితురాలికి ఆపన్న హస్తం అందించారు. రక్షక్ వాహనంలోకి గర్భిణీ ని ఎక్కించి సమీపంలోని బస్టాండ్ దగ్గరకు తీసుకువచ్చారు.తరువాత 108 వాహనంలో రిమ్స్ కు తరలించారర పోలీసులు సకాలంలో పోలీసులు స్పందించడంతో బాధితురాలికి ప్రాణాపాయం తప్పింది. ఆపదలో ఆదుకున్న పోలీసులకు బాధితరాలు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. స్ఫూర్తిదాయక సేవలందించిన చిన్న చౌకు ఎ.ఎస్.ఐ అబ్రహం, సిబ్బంది ని జిల్లా ఎస్.పి కే.కే.ఎన్ అన్బురాజన్ ప్రత్యేకంగా అభినందించారు.

# ఇక ప్రైవేట్ మద్యం షాపులు

నెల్లూరు, ఆగస్టు 18, అన్ని విధాలుగా అప్రదిష్ట మూటకట్టుకున్న జగన్ రెడ్డి మద్యం పాలసీ ఎన్నికలు ముంచుకు వస్తున్న వేళ మారబోతున్నదా? ఇప్పటి వరకూ రాష్ట్రంలో మద్యం వ్యాపారాన్ని జగన్ సర్కారే నిర్వహిస్తూ వస్తున్నది. దేశంలో ఎక్కడా లేని మద్యం బ్రాండ్లను విక్రయిస్తూ.. దేశంలో ఎక్కడా లేనంత అధిక ధరలకు విక్రయిస్తూ ఏపీ మద్యం పాలసీ రాష్ట్రంలో మందుబాబుల జేబులను, ఆరోగ్యాన్నీ గుల్ల చేస్తున్నదన్న విమర్శలు వెల్లువెత్తుతున్న సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు మరింతగా మందుబాబులను పీల్చి పిప్పి చేసి వారి నుంచి మరింత దండుకునే విధంగా ఏపీ సర్కార్ మద్యం పాలసీని మర్చేందుకు సమాయత్త మౌతున్నదని ప్రభుత్వ వర్గాల ద్వారానే తెలుస్తున్నది. ఎందుకంటే సర్కార్ నుంచి వస్తున్న సమాధానం నిధుల సమస్య. నిధుల లభ్యత కోసం మందుబాబుల్ని మరింత పిండుకోవడం కోసం మద్యం దుకాణాల వేలానికి జగన్ సర్కార్ రెడీ అయ్యిందని పరిశీలకులు సైతం విశ్లేషిస్తున్నారు. ప్రస్తుతం మద్యం దుకాణాలన్నీ ప్రభుత్వమే నడుపుతోంది. దశల వారీగా మద్య నిషేధం హామీ ఇచ్చిన జగన్ వచ్చే ఎన్నికల నాటికి ఫైవ్ స్టార్ హోటళ్లకు మాత్రమే మద్యం పరిమితం చేసి ఓట్లు అడుగుతామన్నారు. కానీ ఆ దిశగా చర్యలు తీసుకోవడం సంగతి అటుంచి.. మద్య నిషేధం మా వల్ల కాదంటూ జగన్ చేతులెత్తేశారు. ప్రస్తుత మద్యం పాలసీ మరో నెలన్నరలో, ఇంకా కచ్చితంగా చెప్పాలంటే అక్టోబర్ 1తో ముగుస్తుంది. దీంతో మద్యం దుకాణాల వేలం ద్వారా నిధుల కోసం జగన్ సర్కార్ సన్నాహాలు చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. తద్వారా ప్రభుత్వ మద్యం దుకాణాలకు తోడు ప్రైవేటు మద్యం పాలసీని మార్చాలంటే అందుకు అసెంబ్లీ ఆమోదం అవసరం. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో అసెంబ్లీలో జగన్ ఏ బిల్లు ప్రవేశపెట్టినా ఆమోదం అన్నది ఆటోమేటిక్ గా జరిగిపోతుంది. సభలో జగన్ పార్టీకి ఉన్న మంద బలం అటువంటిది మరి. అయితే అసెంబ్లీ ఆమోదం పొందాలంటే వచ్చే నెల వరకూ ఆగక తప్పదు.ఎందుకంటే అసెంబ్లీ సమావేశాలు వచ్చే నెలలో జరగనున్నాయి. అంటే కొత్త మద్యం పాలసీని సంబంధించి ఆమోదం కోసం ఇందుకు సంబంధించిన బిల్లును వచ్చే నెలలో జరగనున్న అసెంబ్లీ వర్షాకాల సమావేశాలలోనే ప్రవేశ పెట్టే అవకాశం ఉందని పరిశీలకులు అంటున్నారు. కొత్త విధానం వల్ల ఏపీలో మద్యం పేర మరింత దోపిడీకి తెరలేవడం ఖాయమని అంటున్నారు.

# పొలిటికల్ బ్రాండింగ్ లో పార్టీలు

విజయవాడ, ఆగస్టు 18, ఆంధ్రప్రదేశ్ ప్రధాన రాజకీయ పార్టీలు బ్రాండింగ్ వలలో చిక్కుకున్నాయి. ప్రజల్లో తమ పార్టీకే బలముందని నిరూపించుకునేందుకు నానా తంటాలు పడుతున్నాయి. ఈ క్రమంలో బలాన్ని నిరూపించుకోడానికి కోట్లాది రుపాయల ఖర్చుకు వెరవడం లేదు. ఆంధ?రప్రదేశ్ రాజకీయాలను ఇప్పుడు బ్రాండింగ్ వెంటాడుతోంది. పొలిటికల్ కన్సల్టెంట్లు, సెఫాలజిస్టులు, సర్వేలు, చెల్లింపు వార్తల శకం ముగిసి పార్టీలకు జనంలో గుర్తింపు తెచ్చే బాధ్యతను ప్రముఖ బ్రాండ్లకు అప్పగిస్తున్నారు. సామాన్య జనాలకు అంతుచిక్కని ఈ కొత్త తరం వ్యూహాలను తెరపైకి తెస్తున్నారు.కొన్నేళ్ల క్రితం ఏపీలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న రోజుల్లో చంద్రబాబుకు రాష్ట్రంతో పాటు జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తీసుకురావాలని భావించి ఓ అంతర్జాతీయ పిఆర్ సంస్థకు బాధ్యతలు అప్పగించారు. నెలకు దాదాపు రెండున్నర కోట్ల వరకు ఆ సంస్థకు చెల్లించేవారు. 2019 ఎన్నికలకు ఏడాదిన్నర నుంచి ఈ తంతు మొదలైంది. పత్రికల్లో వార్తల నుంచి ప్రకటనల వరకు, ముఖ్యమంత్రి పర్యటనల నుంచి ప్రసంగాల వరకు ప్రతి విషయంలో ఈ కన్సల్టెంట్లు జోక్యం చేసుకునే వాళు. చివరకు మొత్తం గందరగోళం చేసి చంద్రబాబు ఎన్నికల్లో ఓటమి పాలవడం వేరే విషయం.ఏపీలో 2019లో వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వానికి బ్రాండింగ్ తీసుకురావాలనే ఆలోచన ఆయన చుట్టూ ఉండే అధికారులకు వచ్చింది. ఆలోచన రావడం ఆలశ్యమన్నట్లు ముఖ్యమంత్రిని అందుకు ఒప్పించారు. ఢిల్లీ స్థాయిలో వ్యవహారాలను చక్కబెట్టడంతో పాటు ప్రభుత్వానికి సానుకూలంగా జాతీయ స్థాయిలో ప్రచారం కల్పించడానికి పేరున్న ఓ పిఆర్ సంస్థ ఓ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సంస్థకు ఇప్పటికీ ప్రతి నెల లక్షల్లో చెల్లింపులు జరుగుతున్నాయి. మీడియాలో ప్రభుత్వానికి అనుకూలంగా ప్రచారం కల్పించడంతో పాటు ఢిల్లీ స్థాయిలో వివిధ శాఖలో పనులు చక్కబెట్టే బాధ్యతలు ఆ సంస్థ చూస్తుందని అధికార వర్గాలు చెబుతున్నాయి.ఈ సంస్థ సేవలు అందిస్తుండగానే 2020 తొలినాళ్లలో ఏపీ ప్రభుత్వానికి జాతీయ స్థాయిలో బ్రాండింగ్ తీసుకొచ్చేందుకు ఓ జాతీయ టీవీ ఛానల్‌తో ఒప్పందం చేసుకున్నారు. ప్రతినెల ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలకు ప్రచారం కల్పించడంతో పాటు ప్రభుత్వం తరపున చేపట్టే కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించే బాధ్యతల్ని ఆ సంస్థకు అప్పగించారు. దాదాపు నాలుగేళ్లుగా ఈ సంస్థతో ఏపీ ప్రభుత్వానికి ఒప్పందం నడుస్తోంది. ఈ సేవల్ని అందించేందుకు టెండర్లు పిలిచిన సమయంలో దాదాపు రూ. 11కోట్ల రుపాయలకు ఖరారైనా ఆ తర్వాత దానిని రూ. 8.5కోట్లకు పరిమితం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం తరపున చేపట్టే సమ్మిట్‌లు, ఇతర రాష్ట్రాల్లో నిర్వహించే సదస్సులు, సమావేశాలు, ఒప్పంద కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలు ఈ సంస్థకు అప్పగించారు. ఈవెంట్ మేనేజ్మెంట్‌లో పేరొందిన ఈ సంస్థ అతిథుల్ని ఆహ్వానించడం నుంచి కార్యక్రమ నిర్వహణ వరకు అంతా తానై చూసుకుంటుంది. విశాఖలో ఏపీ ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమాన్ని కూడా ఇదే సంస్థ చేపట్టింది. అందుకు ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించారు.ఏపీలో ఎన్నికల వేడి రాజుకుంది. నెలల దూరంలోకి సార్వత్రిక ఎన్నికలు వచ్చేశాయి. ముందస్తు ఎన్నికలు వస్తాయనే ప్రచారాలు కూడా ఇంకా సద్దుమణగలేదు. ఈ నేపథ్యంలో ఏపీలో పార్టీల బలాబలాల మీద సర్వే ఫలితాలు వెలువడుతున్నాయి. ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే ఎవరి బలం ఏమిటనే అంచనాలు వెలువడుతున్నాయి. జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు ఉన్న సంస్థల నుంచి సైతం సర్వేలు వెలువడుతుండటంతో రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.సర్వేల ఫలితాలు ఎలా ఉన్నా ప్రధానంగా పార్టీ క్యాడర్‌లో మనోస్థైర్యాన్ని నింపడం, ఆత్మవిశ్వాసంతో ఎన్నికలకు సిద్ధమయ్యేలా

చూడటం, వలసల్ని నిరోధించడం, గెలుపుపై భరోసా ఇచ్చే లక్ష్యాలతో కొత్త వ్యూహాలకు పదును పెడుతున్నట్లు చెబుతున్నారు. ఇటీవల నెల రోజుల వ్యవధిలోనే వెలువడిన పలు సంస్థల సర్వే ఫలితాలు ఒకే తరహాలో ఉండటం వెనుక ఇదే కారణమని చెబుతున్నారు.ఇటీవల వెలువడుతున్న సర్వేల్లో ప్రముఖ సంస్థల పేర్లకు విస్తృత ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో జాతీయ స్థాయిలో పేరున్న ఓ పత్రిక తమకు ఏపీలో జరుగుతున్న ఎన్నికల సర్వేలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. ఏపీ ప్రభుత్వానికి సేవలు అందించేందుకు ఒప్పందం కుదుర్చుకున్న సంస్థకు సదరు పత్రికకు ఎలాంటి సంబంధం ప్రతిపక్ష పార్టీల నేతలకు వివరణ ఇచ్చుకోవాల్సి వస్తోంది.ఒకే గ్రూప్‌కు చెందిన ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ సంస్థలు గత మార్చిలోనే విడిపోయినట్లు చెబుతున్నారు. అన్నదమ్ముల మధ్య ఆస్తుల పంపకంలో భాగంగా సర్వేలు నిర్వహించే టీవీ, డిజిటల్ సంస్థలకు తమకు సంబంధం లేదని స్పష్టం చేస్తున్నారు.ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఫలితాలను తమకు అనుకూలంగా మార్చుకోడానికి వీలుగా డిజిటల్ కాంపెయిన్ చేయడం, ప్రజల మైండ్ సెట్‌ను అందుకు సిద్ధం చేయడం, గెలుపు ధీమా కల్పించడం ద్వారా ప్రత్యర్థుల్ని గందరగోళానికి గురి చేయడం వంటి వ్యూహాలను ప్రధాన రాజకీయ పార్టీ అమలు చేస్తోంది. రాజకీయ ప్రత్యర్థుల మానసిక స్థైర్యం దెబ్బతీయడంతో పాటు తామే గెలవబోతున్నామనే విశ్వాసాన్ని పార్టీ శ్రేణుల్లో నింపే ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగానే రకరకాల ప్రయత్నాలు తెరపైకి వస్తున్నాయి.

# పాదయాత్రతో కొలిక్కి వచ్చేనా


విజయవాడ, ఆగస్టు 18, బెజవాడలోకి యువ గళం పాదయాత్ర ద్వార లోకేష్ ఎంట్రీ ఇవ్వనున్నారు. అయితే ఇదే సమయంలో కీలకంగా ఉండాల్సిన పార్టీ పార్లమెంట్ సభ్యుడు చేతులు ఎత్తేయటం చర్చ నీయాశంగా మారిందితెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా యువ గళం పేరుతో పాదయాత్ర నిర్వహిస్తున్నారు. ఈ పాదయాత్ర 19వ తేదీన ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోకి ఎంట్రీ ఇవ్వనుంది. ఈ కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించేందుకు తెలుగు దేశం పార్టీకి చెందిన శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నారు. 19వ తేదీ మధ్యాహ్నం నుంచి లోకేష్ గుంటూరు జిల్లా నుంచి ప్రకాశం బ్యారేజ్ మీదగా విజయవాడలోకి ఎంట్రీ ఇస్తారు. ఈ సందర్భంగా లోకేష్‌కు భారీ స్థాయిలో స్వాగతం పలికేందుకు క్యాడర్ ఫుల్ జోష్‌తో ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా లోకేష్ పాదయాత్ర చేస్తూ అధికారం చేపట్టాలని విశ్వ ప్రయత్నాలు చేస్తుంటే గల్లీ స్థాయిలో మాత్రం పార్టీ నాయకులు, విభేదాలు ఇబ్బందిగా మారాయి. ఈ వ్యవహారమే గత ఎన్నికల్లో పార్టీని పరాజయంపాలు చేశాయి. ఈ విషయం బహిరంగ రహస్యమే అయినా పార్టీ నాయకులు మాత్రం విభేదాల విషయంలో తగ్గేదే లేదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో పాదయాత్ర చేస్తున్న లోకేష్ ఈ విభేదాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. విభేదాలను పరిష్కరిస్తున్న తన పాదయాత్రలో నాయకులు కలుపుకొని ఎలా ముందుకు వెళతారనేది సర్వత్రా చర్చనీయాశంగా మారిందితెలుగు దేశం పార్టీకి మొదటి నుంచి కార్యకర్తలే అండగా ఉంటున్నారు. అయితే నాయకులు తీరుతో కార్యకర్తలు కూడా పక్క చూపులు చూడక తప్పటం లేదు. ఇందుకు గత మున్సిపల్‌ఎన్నికలే ప్రధాన కారణంగా చెబుతున్నారు. గత మున్సిపల్ ఎన్నికల్లో పార్లమెంట్ సభ్యుడు కేశినేని నానికి వ్యతిరేకంగా విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఉన్న బుద్దా వెంకన్న, నాగుల్ మీరా తిరుబాటు చేశారు. దీంతో మున్సిపల్ ఎన్నికల్లో తెలుగు దేశం ఘోరంగా పరాజయం పాలయ్యింది. కార్పోరేషన్ పరిధిలో బలమయిన క్యాడర్ ఉన్నా, నాయకుల మధ్య విభేదాలు పార్టీని దెబ్బతీశాయి.గత ఎన్నికల్లో నేతల తీరు పట్ల పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న కేశినేని నాని తీవ్ర అసహనంగా పార్టీలో ఉంటున్నారు. పార్టీలో ఉన్న నాయకులు తనను కాదని ఎదురు తిరగటం వలనే విజయం సాధించలేకపోయామనే భావనలో కేశినేని నాని ఉన్నారు. అంతే కాదు తనకు వ్యతిరేకంగా తిరుబాటు చేసిన బుద్దా వెంకన్న, నాగుల్ మీరాకు అప్పట్లో లోకేష్ సపోర్ట్ చేశారని, ఆయన అండతోనే అంతగా వారంతా రెచ్చిపోయారనే అభిప్రాయం కేశినేనిలో ఉందని పార్టీలో చర్చ జరుగుతుంది. లోకేష్ పాదయాత్ర విజయవాడలోకి ఎంట్రీ ఇస్తున్న టైంలో ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఖర్చులు భరించాలని పార్టీ నాయకత్వం నుంచి సంకేతాలు వచ్చినా ఆయన ఒప్పుకోలేదని ప్రచారం జరుగుతుంది. ఇప్పుడు లోకేష్ పాదయాత్ర ఎంట్రీ నాటికి తరువాత ఎలాంటి పరిస్థితులు ఉంటాయి, పాదయాత్రగా వచ్చిన లోకేష్ ఈ విభేదాలకు ఎలాంటి మార్గాలు చూపుతారనేది చర్చగా మారింది.

# యార్లగడ్డ వార్నింగా... రిక్వెస్టా...

విజయవాడ, ఆగస్టు 18,గన్నవరంలో నిర్వహించిన కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో యార్లగడ్డ వెంకట్రావు ఏం మాట్లాడతారని వైసీపీ, టీడీపీ రెండు పార్టీలు ఆసక్తిగా ఎదురుచూశాయి. వెంకట్రావు పెట్టేబేడా సర్దేసుకుని టీడీపీలోకి జంప్ అవడానికి రెడీగా ఉన్నారన్న ప్రచారంతో.. మీటింగ్‌లో ఆ ప్రస్తావన ఎక్కడా రాకుండా ఆయన జాగ్రత్త పడ్డట్టు తెలిసింది. సమావేశం ప్రధాన అజెండా అధిష్ఠానం తనకు చేసిన అన్యాయాన్ని అందరి ముందుకు తీసుకువెళ్ళడమేనని, అంతకు మించి మాట్లాడితే టాపిక్ డైవర్ట్ అయిపోతుందని భావించిన వెంకట్రావు చాలా జాగ్రత్తగా వ్యహరించినట్టు భావిస్తున్నారు. కేవలం జగన్‌ను నమ్ముకుని అమెరికాలో వ్యాపారం వదిలి గన్నవరంలో రాజకీయం చేయటానికి వచ్చానని చెప్పడాన్ని బట్టి చూస్తే.. సింగిల్ పాయింట్‌గా వైసీపీ నాయకత్వాన్ని టార్గెట్ చేసుకునే యార్లగడ్డ మాట్లాడినట్టు స్పష్టమవుతోంది. జగన్ రమ్మన్నారని సొంత నియోజకవర్గం పెనమలూరును కాదని గన్నవరంలో పార్టీ కోసం పనిచేస్తే అవమానాలు మిగిలాయని చెప్పారాయన.యార్లగడ్డ ప్రసంగంలో ఎక్కువ భాగం వైసీపీ తనకు అన్యాయం చేసిందని చెప్పడానికే ప్రయత్నం చేశారు. వంశీ వల్ల గన్నవరం కార్యకర్తలు ఇబ్బంది పడుతున్నారని చెప్పినా జిల్లా మంత్రులు వారి బాగోగులు పట్టించుకుంటారని జగన్ చెప్పారన్నారు. చంద్రబాబు ప్రతిపక్ష హోదా తీసేయటానికి వంశీని చేర్చుకుంటామని చెబితే వంశీ వల్ల గన్నవరంలో వైసీపీ వాళ్ల హోదాలే పోయాయంటూ చురకలు అంటించారు. టీడీపీ నుంచి వైసీపీలో చేరిన వారికి రోజుల వ్యవధిలోనే ఎమ్మెల్సీలు ఇచ్చారని, కానీ? దుట్టాకు ఇవ్వకపోవడానికి కారణం ఏంటో చెప్పాలని నేరుగా నాయకత్వాన్నే ప్రశ్నించారు. ఒకవైపు పార్టీకి విధేయంగా ఉన్నామని చెబుతూనే? మరోవైపు పార్టీ కార్యకలాపాలను విమర్శిస్తూ, అధిష్ఠానాన్ని ప్రశ్నిస్తూ మాట్లాడటం ఏంటన్న అనుమానాలు వస్తున్నాయి. అంటే? యార్లగడ్డ వెంకట్రావు వైసీపీని విడిచిపెట్టాలని డిసైడయ్యాకే ఇలా మాట్లాడుతున్నారా? వెళ్ళబోయే ముందు తన తప్పేమీ లేదని, అంతా అధినాయకత్వమే చేసిందని ఎస్టాబ్లిష్ చేయదల్చుకున్నారా అన్న ప్రశ్నలు వస్తున్నాయి పరిశీలకులకు. కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి యార్లగడ్డ చేరుకోకముందే సభా ప్రాంగణంలో ఓ ఆడియో క్లిప్ ను పదే పదే ప్లే చేశారు.ఇందులో యార్లగడ్డకు టికెట్ ఇచ్చేలా అధిష్టానంపై ఒత్తిడి తెద్దాం, అధిష్టానంతో తేల్చుకోవాల్సిన సమయం వచ్చింది, మనల్ని కొట్టిన వ్యక్తితో సంధి కంటే రాజకీయాలను వదిలేయటయం మేలనే నినాదాలను పదే పదే ప్లే చేశారు. అంటే? అధిష్టానంతో అమీ తుమీ తేల్చుకోవాలని డిసైడయ్యాకే యార్లగడ్డ మీటింగ్ పెట్టారని, అందుకే టికెట్ ఇవ్వాలంటూ రిక్వెస్ట్ చేస్తూనే ఇవ్వకపోతే నా జకీయ భవిష్యత్‌ను నేను నిర్ణయించుకుంటానని వార్నింగ్ ఇచ్చారని అంటున్నారు. ఎమ్మెల్యే వంశీ మీద తీవ్రస్థాయిలో విమర్శలు చేయకుండా.. కేవలం వైసీపీ అధిష్టానాన్నే టార్గెట్ చేయడం ద్వారా ఫైనల్ గా టికెట్ ఇవ్వకపోతే పార్టీ మారిపోతాననే సంకేతాలు పంపారన్న చర్చ బెజవాడ పొలిటికల్ సర్కిల్స్‌లో జరుగుతోంది.

# ఇచ్చిన మాట నేరవేర్చే సీఎం జగన్ మోహన్ రెడ్డి

నెల్లూరు నా జీవితంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి లాంటి ముఖ్యమంత్రిని చూడలేదనీ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మాట ఇచ్చాడు అంటే కచ్చితంగా నెరవేర్చే వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కొనియాడారు. 2014 వ సంవత్సరానికి ముందు ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న కాంట్రాక్టు ఉద్యోగస్తులను..అధ్యాపకులను అందరిని పర్మినెంట్ చేయడం పట్ల ఎంతో ఆనందంగా ఉందని పర్వత రెడ్డి



చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.తన జీవితంలో ఇలాంటి ముఖ్యమంత్రిని ఇంతవరకు చూడలేదని అన్నార. 23 సంవత్సరాల నిరుద్యోగస్తుల కలను నెరవేర్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.దాదాపు 11 వేల మంది జీవితాల్లో వెలుగు నింపాడు అన్నారు. కాంట్రాక్టు అధ్యాపకులకు.. ఉద్యోగులకు అందరికీ చల్లని కబురు చెప్పారని పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. 2014 సంవత్సరానికి ముందు ఉన్న కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యలను జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లిన వెంటనే క్షణాల్లో ఆమోదించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 25 సంవత్సరాల నుండి 6000 మంది డిఎస్సీ అభ్యర్థులు ఉద్యోగుల కోసం తిరుగుతున్నారని వారి కల కూడా నెరవేర్చిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. ఈ మధ్యకాలంలో ఆరు మంది ముఖ్యమంత్రులు మారారని ఎవరు చేయని సాహసపెతమైన చర్యలు జగన్మోహన్ రెడ్డి తీసుకున్నాడని కొనియాడారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం కావడంతో 50 వేల మంది ఆర్టీసీ ఉద్యోగులు ఆనందంగా ఉన్నట్లు తెలిపారు. 11 వేల మంది వైద్య రంగంలోని వారినీ పర్మినెంట్ మరో పదకొండు వేల మంది స్కూల్ అసిస్టెంట్ గా తీసుకోవడం జరిగిందన్నారు. 660 మంది ఎంఈఓ పోస్టు రావటం ఎంతో ఆనందంగా ఉందన్నారు.పూర్తిస్థాయిలో ఫీజు రియంబర్స్మెంట్ ఇచ్చిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు.గతంలో గవర్నమెంట్ స్కూల్స్ లో మహిళలు బాత్రూం కి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడే వారిని ఆ ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని జగన్మోహన్ రెడ్డి నాడు నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అద్భుతంగా తీర్చిదిద్దారన్నారు. 65 వేల కోట్లు రూపాయలను చదువుకు ఖర్చు చేయటం ఆనందంగా ఉందన్నారు.జగన్మోహన్ రెడ్డి గవర్నమెంట్ లో నేను ఎమ్మెల్సీ గా పనిచేయటం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.గతంలో ఏపీలో 3.10.000 మంది ఉద్యోగస్తులు ఉండేవారని ఒకేరోజు లక్ష 30 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు.13 జిల్లాలను 26 జిల్లాలుగా మార్చి పాలన వ్యవస్థ చక్కగా మార్చినట్లు తెలిపారు. నా జీవితంలో ఇలాంటి ముఖ్యమంత్రినీ చూడలేదని పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ప్రజల మనిషి జగన్మోహన్ రెడ్డి గవర్నమెంట్ లో తాను ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా విధులు నిర్వహిస్తున్నందుకు ఎంతగానో గర్వపడుతున్నట్లు ఎమ్మెల్సీ పర్వత్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఆరు సంవత్సరాలు ఉపాధ్యాయ.. అధ్యాపకుల సమస్యలు తీర్చడానికి తన వంతు కృషి చేస్తానని పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి జగన్ కు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం వైఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి ప్రభుత్వ అధ్యాపకుల.. కాంట్రాక్ట్ ఉద్యోగస్తుల సమస్యలు తీర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో భారీ స్థాయిలో ప్రభుత్వ అధ్యాపకులు.. కాంట్రాక్టు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# గుంటూరులో ఎమ్మెల్యే వర్సెస్ మేయర్

గుంటూరు, ఆగస్టు 18, గుంటూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో విభేదాలు మరోసారి బయటపడ్డాయి. ఎమ్మెల్యే ముస్తఫా మేయర్ శివ నాగ మనోహర్ నాయుడు మధ్య బహిరంగంగా మాటల యుద్ధం వెలుగు జరిగింది. గుంటూరు నగరపాలక సంస్థ సమావేశంలో జరిగిన వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు నీ ఉద్దేశించి ఎమ్మెల్యే ముస్తఫా బహిరంగంగా చేసిన వ్యాఖ్యలు సొంత పార్టీలోనే చర్చకు దారి తీశాయి. నగరపాలక సంస్థ కౌన్సిల్ అధికారిక సమావేశంలో అభివృద్ధి వ్యవహారం పై మొదలైన చర్చలు ఇరువురు అధికార పార్టీ నాయకుల మధ్య మాట మాట పెరగటం వివాదానికి కారణమైంది. మీకు ఓట్లు వేసినందుకు అభివృద్ధి కనిపించడం లేదంటూ శాసనసభ్యుడు ముస్తఫా వ్యాఖ్యలు చేశారు. మేయర్ కూడా ఘాటుగా రిప్లై ఇచ్చారు . చర్చకు సిద్ధమని ప్రశ్నలకు సమాధానం ఇస్తామని వెల్లడించారు. గుంటూరు కార్పొరేషన్ పరిధిలో జరిగే కార్యక్రమాలకు తమకు కనీసం సమాచారం కూడా ఇవ్వడం లేదని శాసన సభ్యుడు ముస్తఫా మండిపడ్డారు. అధికార పార్టీలో ఉన్నామని గౌరవ మర్యాదలు కూడా అడిగి తీసుకోవాల్సిన దౌర్భాగ్యం ఏర్పడిందని శాసనసభ్యుడు ముస్తఫా చేసిన వ్యాఖ్యలపై మనోహర్ తప్పు పట్టారు.. గుంటూరు నగరపాలక సంస్థ కౌన్సిల్ పదేళ్ల తర్వాత జరిగాయి.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నగరపాలక సంస్థకు ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అత్యధిక కార్పొరేటర్ సీట్లను చేసుకొని గుంటూరు మేయర్ పీఠాన్ని దక్కించుకుంది. అయితే కార్పొరేషన్ ఎన్నికలు జరిగి అధికార పక్షం పవర్ లోకి వచ్చిన తర్వాత నుండి నాయకుల మధ్య విభేదాలు బహిర్గతమయ్యాయి. గతంలో కార్పొరేషన్ అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదంటూ ఎమ్మెల్యే ముస్తఫా కార్పొరేషన్ అధికారిక సమావేశంలోనే చిందులు వేశారు. అంతేకాదు నగరపాలక సంస్థ పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, తాము చెప్పినా కూడా అనుమతులు ఇవ్వకుండా కాసులకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే ముస్తఫా కీలకమైన ఆరోపణలు కూడా చేశారు. అంతేకాదు వైసీపీ నుండి గెలుపొందిన కార్పొరేటర్లు తనను కాదని పార్టీలో కొందరు నాయకులు చెప్పినట్లుగా నడవడం, అందుకు మేయర్ కూడా సహకరించడం పై ముస్తఫా అసంతృప్తిగా ఉన్నట్లు పార్టీలో ప్రచారం జరుగుతుంది.గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో మేయర్ శివకోటి నాగ మనోహర్ నాయుడు పై స్థానిక శాసనసభ్యుడు ముస్తఫా ఆరోపణలు చేయటం అంతర్గతంగా ఉన్న విభేదాలు నేపథ్యంలో ఇలాంటి ఘటనలు బహిరంగంగా వినిపిస్తున్నాయని పార్టీ నాయకుల్లో ప్రచారం జరుగుతుంది. ఈ వ్యవహారం పై గతంలోనే పార్టీ నాయకుల దృష్టికి కూడా తీసుకు వెళ్లినట్లుగా చెబుతున్నారు. గుంటూరు నగరంలో తనకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఎమ్మెల్యే ముస్తఫా తన ఆవేదనను పార్టీ నాయకుల దృష్టికి కూడా తీసుకు వెళ్లారని అంటున్నారు. పార్టీ నాయకులు కూడా అందరినీ కలుపుకొని వెళ్లాలని సర్ది చెప్పి పంపినట్లుగా ప్రచారం జరుగుతుంది. తన ఆవేదనను సరైన రీతిలో పార్టీ పెద్దలు పట్టించుకోలేదనే అభిప్రాయంతోనే శాసనసభ్యుడు గా ఉండి కూడా బహిరంగ వేదికల పై నే పార్టీ నాయకులను కామెంట్స్ చేస్తున్నారని అంటున్నారు.

# ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి

చిత్తూరు పలమనేరు నియోజకవర్గం పలమనేరు మండలం నాగమంగళం ఫ్లైఓవర్ వద్ద శుక్రవారం ఉదయం తిరుపతికి చెందిన బాలాజీ కుమార్ అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంలో పలమనేరు చిత్తూరు జాతీయ రహదారిపై ప్రయాణిస్తూ అదుపుతప్పి కింద పడడంతోమృతి చెందినట్లు స్థానికులు తెలిపారు, పలమనేరు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీ మార్లబండ అంజినేయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి





కోసిగి, ఆగస్టు 18 (విభారె న్యూస్) కోసిగి మండలం సజ్జలగుడ్డం గ్రామ ఇలవేల్పు శ్రీ మార్లబండ అంజినేయ స్వామి దేవాలయం జీర్ణోద్ధరణ పనుల అనంతరం నూతన గోపురంపై కళస ప్రతిష్ఠాపన కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఆలయ కమిటీ వారు సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలుకగా హోమ ప్రదక్షిణలు చేసి,అంజినేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం గ్రామ నాయకులు, ఆలయ కమిటీ అద్వరంలో ఎమ్మెల్యేను శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో యస్ఐ సతీష్ కుమార్, యంపీపీ ఈరన్న, ఆర్లబండ సహాకార సంఘం అధ్యక్షులు నాడిగేని నరసింహులు, బెట్టనగౌడ్,జగదీష్ స్వామి, మాణిక్యరాజు,మంగమ్మ, జంపాపురం బసిరెడ్డి,దొడ్డి నర్సన్న,కాల్వ లక్ష్మయ్య, మల్లికార్జున గౌడ్,జెకె మల్లయ్య,ముక్కిరయ్య, జి.వెంకటేష్,జాంబవంత, కాంట్రాక్ట్ నాగరాజు,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం, ఇద్దరి అరెస్ట్



ఎమ్మిగనూరు టౌన్ ఆగస్టు 18 విభారె న్యూస్:-కర్ణాటక మధ్యాహ్నం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు సెబ్ సీ.ఐ. జయరాం నాయుడు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం మంత్రాలయం మండలం మాలపల్లి బస్టాప్ వద్ద సెబ్ ఎస్సై సోమశేఖర రావు తన సిబ్బందితో వాహనాలను తనిఖీ చేస్తుండగా గోనెగండ్ల మండలం గంజహల్లి గ్రామానికి చెందిన అరవ ఉరుకుందు, ఎమ్మిగనూరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన నల్లబోతుల సమర అనే వ్యక్తుల ద్విచక్ర వాహనాలను తనిఖీ చేయగా 18 బాక్సులలో 1728 టెట్రా ప్యాకెట్ల కర్ణాటక మద్యం లభించినట్లు తెలిపారు. వీటి విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని అన్నారు. వారి వెంట ఉన్న మరో వ్యక్తి తప్పించుకు పారిపోయాడన్నారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేసి వారి వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## చుక్కల భూములను పట్టా భూములుగా మార్చాలి

### సిపిఐ జిల్లా నాయకుల డిమాండ్




నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 18 విభారె న్యూస్ :- రాష్ట్ర ప్రభుత్వము లక్షల ఎకరాల చుక్కల భూములను సెక్షన్ 22/ ఎ. కింద నిషేధ జాబితా నుంచి తొలగించాలని జీవో విడుదల చేసిన కూడా జిల్లా రెవెన్యూ అధికారులు వాటిని అమలు పరచకపోవడం విచారకరమన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి. ఎన్. రంగనాయుడు. సిపిఐ. జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్. బాబా పక్రుద్దీన్. శుక్రవారం నాడు ఓ ప్రకటనలో మాట్లాడుతూ .రాష్ట్ర ప్రభుత్వము చుక్కల భూములను నిషేధిత జాబితా నుండి తొలగించింది. నంద్యాల జిల్లాకు జీవో నెంబర్ 179 ద్వారా నిషేధిత నుండి తొలగించిన భూములు రిజిస్టర్ అయ్యేందుకు ప్రభుత్వం వీలు కల్పించింది. కానీ భూమి స్వభావము. అనే కాలంలో ప్రభుత్వ భూమి అని ఉన్నందున ఆయా సబ్ రిజిస్టర్లు ఆఫీసులో సిస్టం తీసుకోక పోవడం వలన రైతులకు అత్యవసర పరిస్థితిలో రైతులు వాటిన అమ్ముకునేందుకు వీలు కావడం లేదన్నారు. దీనికి రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యమే కారణమని అన్నారు. వెంటనే జిల్లా రెవెన్యూ అధికారులు ఆయా మండలాల్లో ఉన్న చుక్కల భూముల రికార్డులను తెప్పించుకొని వాటిని ప్రభుత్వ భూమిగా ఉన్న పొలాలను పట్టా భూమిగా మార్పు చేసి రిజిస్టర్ జరిగే విధంగా ఉమ్మడి ప్రొసీడింగ్ ఆర్డర్ ఇవ్వాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు.

# ఏఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణ మహాసభలను జయప్రదం చేయండి



ఆదోని, ఆగష్టు 18 విభారె న్యూస్ :అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మహాసభల కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.శ్రీరాములు గౌడ్,జిల్లా సహాయ కార్యదర్శి విజేంద్ర,షాభిర్ బాషా లు మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించిందని అందులో భాగంగానే ఉన్నత విద్యకు శాపంగా మారిన జీఓ 77ను రద్దు చేయాలని,జీఓ వలన పీజీ చదివే విద్యార్థులు ప్రైవేట్ కళాశాలల్లో చదివితే ఫీజులను ప్రభుత్వం ఇవ్వదని, కేవలం యూనివర్సిటీ లో చదివే విద్యార్థులకు మాత్రమే ఫీజులను ప్రభుత్వం చెల్లిస్తుందని ఇది విద్యార్థులకు నష్టం జరుగుతుందని అన్నారు.అదేవిధంగా జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచితంగా ఇవ్వాల్సిన పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్నం భోజనం దూరం చేసి విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారన్నారు.విద్యార్థులకు ఇవ్వాల్సిన అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన నిధులను పూర్తిగా చెల్లించకుండా రకరకాల కొర్రీలు పెట్టి విద్యార్థులకు అరకొరగా చెల్లింపులు చేస్తున్నారు. చివరకు ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఉచితంగా అందించాల్సిన వైద్య విద్యను పూర్తిగా ప్రైవేట్ పరం చేసి రిజర్వేషన్లకు తూట్లు పొడుస్తున్నారని దాని వలన పేద విద్యార్థులు వైద్య విధ్యనభ్యసించే వారు తీవ్రంగా నష్టపోతారని,100%ఉచితంగా వైద్య విద్యలో సీట్లను ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము.అదేవిధంగా రెండో ముంబాయి గా పేరు ప్రసిద్ధి చెందిన ఆదోనిలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల మరియు ప్రభుత్వ మోడల్ స్కూల్,నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనాలు,నూతన కోర్సులు ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించాలని స్థానిక ప్రజాప్రతినిధులను డిమాండ్ చేశారు.వీటన్నింటిపై చర్చించేందుకు జిల్లా నిర్మాణ మహాసభలను ఆగస్ట్ 25వ తేదీన కర్నూలు నగరంలోని ఎస్టీయూ భవన్ లో నిర్వహిస్తున్నామని, ఈ మహాసభలకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కరపత్రాలను విడుదల చేసిన వారిలో ఏఐఎస్ఎఫ్ నాయకులు వీరేష్, గోవర్ధన్, వీరేంద్ర, మహేష్, సోము, ఆకాష్, శివ, బసవరాజు, కిషోర్, అనిల్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థానం రాజగోపుర నిర్మాణం కొరకు మంత్రాలయం మండలం కల్లు దేవకుంట వాస్తవ్యుల విరాళం.



కౌతాళం ఆగష్టు 18 విభారె న్యూస్.శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థానరాజగోపురనిర్మాణం కొరకు 1,01,116/-,శాశ్వత అన్నదానం కొరకు1,02,000/-మంత్రాలయం మండలం, కల్లుదేవకుంట వాస్తవ్యులు కల్లుదేవకుంట విఖ్యాత రెడ్డి,కుటుంబ సభ్యులు విరాళంగాచెల్లించియున్నారు. దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు శ్రీ స్వామి దర్శనం,స్వామివారి శేష వస్త్రము,లడ్డూ ప్రసాదాలు, ఆశీర్వాదాలు కల్పించి,బాండు పేపర్, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ ఉప ప్రధాని అర్చకులు పూజన్న స్వామి,ఉమేష్ స్వామి, దేవస్థాన సిబ్బంది ఉమేష్ పాల్గొన్నారు.

# సకల సౌభాగ్యాలను ప్రసాదించే దివ్యమైన మాసం శ్రావణ మాసం : శ్రీ. యాదవల్లి కార్తికేయ శర్మ

నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 18 విభారె న్యూస్ :- (17-08-2023 గురువారం నుండి 14-09-2023 గురువారం వరకు)సృష్టి, స్థితి, లయ కారకులైన త్రిమూర్తులలో స్థితికారుడు, దుష్టశిక్షకుడు, శిష్టరక్షకుడు అయిన శ్రీమహావిష్ణువుకు, ఆయన దేవేరి అయిన శ్రీమహాలక్ష్మికి అత్యంత ప్రీతికరమైన, వివిధ వ్రతాలు, పూజలు ఆచరించడం వలన విశేష ఫలితాలు, సకల సౌభాగ్యాలను ప్రసాదించే దివ్యమైన మాసం “శ్రావణ మాసం”.చాంద్రమానం ప్రకారం శ్రావణమాసం ఐదవ మాసం. ఈ మాసంలోని పూర్ణిమనాడు చంద్రుడు శ్రవణ నక్షత్రం సమీపంలో ఉంటాడు కనుక ఈ మాసానికి “శ్రావణ మాసం” అని పేరు వచ్చింది. శ్రీ మహావిష్ణువు జన్మ నక్షత్రం “శ్రవణా నక్షత్రం” అటువంటి శ్రవణా నక్షత్రం పేరుతో ఏర్పడిన శ్రావణ మాసం శ్రీమహావిష్ణువు పూజకు ఉత్కృష్టమైన మాసం. శ్రావణమాసంలోని మూడు వారాలు అత్యంత పుణ్యప్రదమైనవి. “మంగళ, శుక్ర, శనివారాలు” ఈ మాసంలో అత్యంత ప్రధానమైనవి, మహత్తును కలిగినవి.శ్రావణమాసంలోని మంగళవారాలు శ్రీగౌరీ పూజకు, శుక్రవారాలు శ్రీలక్ష్మీ పూజకు, శనివారాలు శ్రీమహావిష్ణువు పూజకు ముఖ్యమైన దినాలు. వీటికితోడు శ్రావణమాసంలోని శుక్లపక్షంలో గల పదిహేను రోజులు ఎంతో విశేషమైన రోజులనీ, ఒక్కోరోజు ఒక్కో దేవుని పూజ చేయాలని శాస్త్ర వచనం. శ్రావణమాస పర్వదినములు”19- మధుశ్రవా వ్రతం20- - నాగ చతుర్థీ,దుర్వాగణపతి వ్రతం. 21-- నాగ పంచమి మంగళగౌరీ వ్రతం.గరుడ పంచమి, 22-- కల్కి జయంతి” సూర్యపూజ25 - వరలక్ష్మీ వ్రతం తరిగొండ వెంగమాంబ వర్ధంతికౌమారీ దేవీ పూజ 27- సర్వైకాదశి28-- దామోదర ద్వాదశి29- ఋగ్వేద ఉపాకర్మ ఓనం పండుగ30- రక్షాబంధన్ రాఖీ పండుగ31-శ్రావణ పూర్ణిమ, తైత్తరీయోపాకర్మ, పుబ్బకార్తె, విఖనస జయంతి, హయగ్రీవ జయంతి,01- బృహత్తల్ప ద్వితీయాఅశూన్యశయన వ్రతం శ్రీ రాఘవేంద్ర ఆరాధన03 - సంకటహర చతుర్థి05- - ఉపాధ్యాయ దినోత్సవం06-- స్మార్త శ్రీకృష్ణాష్టమి07-- గోకులాష్టమి దశఫల వ్రతారంభం08-- కౌమారీ దేవి పూజ10- - సర్వ ఏకాదశి13-- మాస శివరాత్రి14-- ఉత్తర కార్తె ప్రారంభం పోలాల అమావాస్య రుద్ర సావర్ణిక మన్వాది15-- శైవ మౌనవ్రతంమహిళలకు సౌభాగ్యానిచ్చే శ్రావణ మాస వ్రతాలుబిశ్రావణమాసం మహిళలకు అత్యంత ముఖ్యమైనది. మహిళలు పాటించే వ్రతాల్లో అధికంగా ఈ మాసంలోనే ఉండడంవల్ల వ్రతాలమాసమని, సౌభాగ్యాన్ని ప్రసాదించే మాసమని కూడా పేర్కొనబడింది. మంగళగౌరీ వ్రతంశ్రావణమాసంలో ఆచరించే వ్రతాల్లో ముఖ్యమైనది ఈ వ్రతం. ఈ వ్రతాన్ని కొత్తగా పెళ్ళైన ముత్తైదువలు చేయాలి. నెలలోని అన్ని మంగళవారాలు దీనిని చేయవలెను. వరలక్ష్మీ వ్రతంబి మహిళలకు అత్యంత ముఖ్యమైన శ్రావణమాసంలో ఆచరించే మరో ప్రధానమైన వ్రతం శ్రీ వరలక్ష్మీ వ్రతం. దీనిని పూర్ణిమ ముందు వచ్చే శుక్రవారం ఆచరింపవలెను. శ్రావణమాసంలో వచ్చే పండగలుశుక్ల చవితి - నాగులచవితి మన రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు నాగులచవితి పండుగను జరుపుకుంటారు. ఉపవాసం ఉండి పుట్ట వద్దకు వెళ్ళి పాలు పోసి పూజిస్తారు.శుక్ల ఏకాదశి - పుత్రదా ఏకాదశి ఈ ఏకాదశికే లలితా ఏకాదశి అని కూడా పేరు?. పుత్ర సంతానం కావాలనుకునేవారు ఈనాడు ఏకాదశీ వ్రతాన్ని ఆచరించడం మంచిది. శ్రావణ పూర్ణిమ - రాఖీపూర్ణిమసోదరుడి సుఖసంతోషాలు కోరుతూ అక్కాచెల్లెళ్ళు సోదరుడి చేతికి రాఖీ కడతారు. నుదుట బొట్టు పెట్టి, అనంతరం మిఠాయిలను తినిపిస్తారు. సోదరుడు సోదరి ఆశీర్వాదం తీసుకుని కానుకలివ్వడం ఆనవాయితీ. అంతే గాక ఈ దినం పాత యజ్ఞోపవీతాన్ని విసర్జించి కొత్తది ధరించడం ఆచారం.పూర్ణిమ - హయగ్రీవ జయంతిబి వేదాలను రక్షించేందుకు శ్రీమహావిష్ణువు హయగ్రీవ రూపం ధరించినట్లు పురాణ కథనం. హయగ్రీవ జయంతి ఐన ఈ రోజు హయగ్రీవుడిని పూజించి శనగలు, ఉలవలతో గుగ్గిళ్ళు



తయారుచేసి నైవేద్యం సమర్పిస్తారు కృష్ణ విదియ- శ్రీరాఘవేంద్రస్వామి జయంతిబి క్రీ.శ.1671 వ సంవత్సరంలో విరోధికృత్ నామ సంవత్సరం శ్రావణ బహుళ విదియనాడు శ్రీరాఘవేంద్రస్వామి వారు సజీవంగా సమాధిలో ప్రవేశించారు. కృష్ణపక్ష అష్టమి - శ్రీకృష్ణాష్టమి శ్రీమహావిష్ణువు ధరించిన అవతారాల్లో ఎనిమిదో అవతారమైన శ్రీకృష్ణపరమాత్మ జన్మించిన దినం. దీనినే కృష్ణాష్టమి లేదా జన్మాష్టమి అని పేర్లు. ఈ రోజు పగలంతా ఉపవాసం ఉండి సాయంత్రం కృష్ణుడిని పూజించి నైవేద్యంగా పాలు, పెరుగు , మీగడ, వెన్నలను సమర్పించడం ఆచారం.కృష్ణపక్ష అమావాస్య - పోలాల అమావాస్యబిఇది వృషభాలను పూజించే పండుగ. కాగా కాలక్రమములో పోలేరమ్మ అనే గ్రామ దేవతలను ఆరాధించే పర్వదినంగా మార్పు చెందింది. ఇది ఆచరించడం వల్ల పిల్లలకు అకాల మృత్యు భయం తొలగిపోతుంది అని శాస్త్రాలు చెబుతున్నాయి.

# భూ పోరాటాలకు సిద్ధం కండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు పిలుపు






నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 18 విభారె న్యూస్ :-ఇళ్ల స్థలాలు సాగు భూమిలేని పేదల కోసం భూ పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నంద్యాల జిల్లా సమితి సమావేశం స్థానిక నంద్యాల సిపిఐ కార్యాలయం నందు సంఘం జిల్లా అధ్యక్షులు కే రాధాకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ జిల్లాలోని సాగు భూముల కోసం ఉపయోగపడే ప్రభుత్వ భూములు, ఇండ్ల స్థలాల కోసం ఉపయోగపడే భూములు ఉన్నాయని, వాటిని భూస్వాములు, అధికార పార్టీ నాయకులు, ఆక్రమించుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారని. వాటిని ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకొని భూమిలేని పేదలకు పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వ్యవసాయ కార్మిక సంఘంగా భూ పోరాటాల ద్వారా భూములను పేదలకు స్వాధీనం చేసి ఇవ్వడానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాప్ ఉపాధ్యక్షురాలు మహేశ్వరమ్మ కోశాధికారి లక్ష్మీదేవి, మాణిక్యం అమ్మ ,ముంతాజ్, రాని, బాల వరదరాజు, సుంకన్న సామేలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ ఉద్యోగులకు పాతపెన్షన్ విధానాన్ని మాత్రమే అమలు చేయాలి.

### - జిపిఎస్ అమలు కొరకు ప్రభుత్వ మొండి వైఖరి తగదు.




కర్నూలు ఆగష్టు 18 విభారె న్యూస్. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోవచ్చినప్రభుత్వం,నేడుఆ హామీని నెరవేర్చకుండా,ఏ మాత్రం అమోద్యయోగం కానీ జిపిఎస్ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించడం,ముమ్మాటికి ఉద్యోగులను మోసం చేయడమే అని సిపియస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జహీర్ అబ్బాస్ వాపోయారు.దీనిని రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగుల వ్యతిరేకిస్తు న్నారని తెలిపారు. ఇందుకు నిరసనగా సెప్టెంబర్ 1న “ వై నాట్ ఓపి ఎస్” అనే నినాదం తో చలో విజయవాడ కార్యక్ర మం ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో ఉద్యోగుల పాల్గొని ప్రభుత్వానికీ మన వాణి వినిపించాలని కోరారు.

# శ్రీశైల దేవస్థాన అన్నప్రసాద వితరణ కు హైదరాబాద్, మహానంది వాస్తవ్యుల విరాళం.



శ్రీశైలం ఆగస్టు 18 విభారె న్యూస్.శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో భక్తులకు ప్రతినిత్యం జరిగే అన్న ప్రసాద వితరణ కు గాను శుక్రవారం రోజు రూ. అశోక్‌గౌడ్, హైదరాబాద్ వాస్తవ్యులు 1,01,116/- లను, కుశాల్ కుమార్ రెడ్డి మహానంది వాస్తవ్యులు రు.1,,01,116/- లను దేవస్థాన పర్యవేక్షకులు టి. హిమబిందుకు అందజేయడం జరిగింది. దేవస్థానం వారు వీరికి స్వామివారి ప్రత్యేక దర్శనం చేయించి శాలువాతో సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసి స్వామి అమ్మవారి చిత్రపటాలను అందజేశారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**